


## ఎఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 218 బుధవారం 19 నవంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నేడు పుట్టపర్తిలో

## పర్యటించనున్న సీఎం , ప్రధాని మోదీ

**పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు**

**కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల**

**46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ**

**రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి**



**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునేడు(నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. మిగతా 2లో...

# హిడ్మా ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేత

## ఆయన భార్యతో సహా ఆరుగురు మావోయిస్టులు హతం

**అతనిపై రూ. ఆరు కోట్ల రివార్డు.**

**ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఘటన**



అమరావతి :**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతి చెందాడు. ఆయన భార్యతో కలిపి ఆరుగు రు హతమయ్యారు. మృతి చెందిన హిడ్మా సెంట్రల్ కమిటీ సభ్యుడు కాగా, ఆయన భార్య మడకం రాజే అలియాస్ రాజక్క డివిజన్ కమిటీ మెంబర్‌గా కొనసా గుతున్నారు. మృతి చెందినవారిలో చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్, మల్లా, దేవే ఉన్నారు. నెలరోజులుగా భారీ కూంబింగ్ భద్రతా బలగాలు ఆపరేషన్ హిడ్మా పేరిట ప్రత్యేక





ఆపరేషన్ చేపట్టాయి. హిడ్మా కోసం గత నెలరోజులుగా భారీ కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతం లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్టు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. మిగతా 2లో...


## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

**ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్**

**విజయవాడ శివార్లలో మావోయిస్టుల స్థావరం గుర్తింపు**

**కేంద్ర, రాష్ట్ర బలగాల జాయింట్ ఆపరేషన్‌లో 27 మంది అరెస్ట్**

**వారిలో 12 మంది మహిళలు, నలుగురు కీలక నేతలు**



## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన అవగాహన

హైదరాబాద్ **నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఓపెన్ వర్సిటీ అభివృద్ధి చెందనున్నది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది. మిగతా 2లో...



## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

**అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం**

**కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన**




# కేంద్రం సహకరించాలి

## ప్రాంతీయ అర్బన్ డెవలప్‌మెంట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి




**పట్టణాభివృద్ధి, ఫ్యూచర్ సిటీకి మద్దతు ఇవ్వాలి**

**గుజరాత్ తరహాలోనే తెలంగాణకు నిధులివ్వండి**

**మూసీ పునరుజ్జీవం, మెట్రో రైల్ విస్తరణకు అనుమతులివ్వండి**

**డిసెంబర్ 9న 'రైజింగ్ తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్' ఆవిష్కరణ**

హైదరాబాద్**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):**
పట్టణాభివృద్ధికి కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కోరారు. భారత్ ఫ్యూచర్ సిటీకి మద్దతునివ్వాలన్నారు. గుజరాత్‌కు సహకరించినట్టుగానే తెలంగాణ రాష్ట్రానికి నిధులను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం, మెట్రో రైల్ విస్తరణకు వెంటనే అనుమ తులివ్వాలని కేంద్రాన్ని కోరారు. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ దిశగా రాష్ట్రం మిగతా 2లో...

## వాట్సాప్‌లో మీసేవ పోర్టల్

**నేరుగా పొందేలా అవకాశం**

**ప్రారంభించిన తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు**



హైదరాబాద్,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో మీ సేవ సేవలు అందుబాటులోకి వచ్చాక కుల, ఆదాయ వంటి ఇతరత్రా సర్టిఫికెట్స్ పొందడం ఈజీ అయిపోయింది. అయితే ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా 2లో...

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

**ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో డిసెబర్‌లో ర్యాలీ**

**మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ భేటీలో నిర్ణయం**



న్యూఢిల్లీ,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** ఎస్ఐఆర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ ప్రథమార్ధంలో ర్యాలీ నిర్వహించాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియ ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు మిగతా 2లో...

# పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి

## ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్

**21న జాతీయ రహదారుల దిగ్బంధం**

**పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి**

ఆదిలాబాద్,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):**అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. మిగతా 2లో...



# హిడ్మా ఎన్‌కౌంటర్

(మొదటి పేజి తరువాయి)
ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్టు చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టుల్లో ఉన్న మిగిలిన కీలక నేతల కోసం కూడా గాలిస్తున్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. ఘటనాస్థలి వద్ద అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్, డీఐజీ గోపీనాథ్ జెట్టి ఉన్నారు.

**హిడ్మా అలియాస్ సంతోష్ ఎవరు?**
ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పూర్వాటి గ్రామంలో జన్మించిన హిడ్మా 17 ఏండ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన ఆయనకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండ కారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహ కర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావో యిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

**రూ.6 కోట్ల రివార్డు**
దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా చేసిన హిడ్మా రెండు దశాబ్దాల్లో జరిగిన మావోయిస్టు కీలకదాడులకు సూత్రధారిగా గుర్తింపు పొందాడు. దంతేవాడ, సుక్మా పరిధిలో 30కి పైగా భారీ దాడులకు ఈయనే నేతృత్వం వహించారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పలు రాష్ట్ర ప్రభుత్వాలు హిడ్మా పై



రూ.6 కోట్ల వరకు రివార్డు ప్రకటించాయి.

**ఛత్తీస్‌గఢ్‌లోనూ ఎదురుకాల్పులు**
ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళ వారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు %-% భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్టు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

### ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్

విజయవాడ నగర శివార్లలో మావోయిస్టుల కదలికలు తీవ్ర కలకలం రేపాయి. అత్యంత పకడ్బందీగా అందిన సమాచారంతో కేంద్ర, రాష్ట్ర బలగాలు సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. కానూరు కొత్త ఆటోనగర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని షెల్టర్‌గా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్న వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో కేంద్ర బలగాలతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్ దళాలు పాల్గొన్నాయి.

పోలీసు వర్గాల కథనం ప్రకారం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ మావోయిస్టుల బృందం సుమారు పది రోజుల క్రితం విజయవాడకు చేరుకుంది. తాము కూలీ పనుల కోసం వచ్చామని స్థానికులను నమ్మించి, ఆటోనగర్‌లోని ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. అయితే, వీరి కదలికలపై అనుమానం రావడంతో నిఘా వర్గాలు సమాచారం సేకరించాయి. దీని ఆధారంగా బలగాలు మంగళవారం తెల్లవారుజామున ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని మెరుపుదాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో 12 మంది మహిళలు, నలుగురు కీలక స్థాయి నేతలతో పాటు 11 మంది మిలీషియా సభ్యులు, సానుభూతిపరులను అరెస్ట్ చేసినట్లు అధికారులు ధృవీకరించారు.

విచారణలో మావోయిస్టులు నగర శివార్లలో నాలుగు చోట్ల ఆయుధాలు, పేలుడు పదార్థాలతో కూడిన డంప్‌లను ఏర్పాటు చేసినట్లు కీలక సమాచారం లభించింది. దీంతో అప్రమత్తమైన బలగాలు ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. డంప్‌లను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. మరోవైపు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమాని గత నెలన్నరగా విదేశాల్లో ఉన్నట్లు తేలింది. దీంతో భవన వాచ్‌మేన్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన మావోయిస్టులు.. వ్యూహం మార్చి విజయవాడ వంటి కీలక నగరంలో స్థావరం ఏర్పాటు చేసుకోవడం భద్రతా వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నగరంలో ఉంటూ తమ కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలో భాగంగానే ఇక్కడికి వచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అరెస్ట్ అయిన వారిని మరింత లోతుగా విచారించి, వారి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# కేంద్రం సహకరించాలి

ముందుకు సాగుతున్నదనీ, అందులో భాగంగా డిసెంబర్ 9న రైజింగ్ తెలంగాణ విజన్ -2047 డాక్యు మెంట్' ఆవిష్కరించనున్నట్టు సీఎం తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హొటల్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రాంతీయ అర్బన్ డెవలప్‌మెంట్ సమావేశంలో సీఎం మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తేనే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 వేల ఎకరాలతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్టు ఈ సందర్భంగా సీఎం వివరించారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంగా పని చేస్తున్నట్టు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10వ శాతం తెలంగాణ వాటా ఉండా లని చూస్తున్నట్టు తెలిపారు. మూడేండ్లలో ఎలక్ట్రిక్ బస్సులనే నడుపుతామన్నారు. అన్ని రాష్ట్రాలకు తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. అందుకు కేంద్ర సహకారం ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన



దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని తెలిపారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవం తమవుతుందని చెప్పారు. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. జీడీపీలో ప్రధానంగా ఐదు మెట్రో పాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబయి, బెంగ ళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకం గా ఉన్నాయనీ, కేంద్రం సహకరించకుంటే రాష్ట్రా లాభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ గుజరాత్ మోడల్ రూపొందిం చుకున్నట్టే తాము తెలంగాణ మోడల్ తీసుకొచ్చా మని వివరించారు. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్టే తాము మూసీ పునరుజ్జీవం చేయబోతున్నట్టు చెప్పారు. అభివృద్ధి కోసం కేంద్రాన్ని కోరుతామనీ, ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభారు మోహన్‌లాల్ దేశారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వాట్సాప్‌లో మీసేవ పోర్టల్

(మొదటి పేజి తరువాయి)
ఇకపై పదే పదే మీ-సేవ కేంద్రాలకు వెళ్లే శ్రమ తగ్గించడానికి, మీ-సేవకు సంబంధించిన అన్ని సేవలను ఇకపై వాట్సాప్ ద్వారానే అందించనుంది. తెలంగాణలో ఇకపై వాట్సాప్‌లోనే మీ-సేవ సర్టిఫికెట్లు అందనున్నాయి. వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం.. వినియోగదాలు వాట్సాప్ లోనే సర్టిఫికెట్స్ పొందే అవకాశం కల్పించింది. మీ-సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ అన్నీ వాట్సాప్‌లోనే చెక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఆమోదం పొందితే ఆ సర్టిఫికెట్‌ను సైతం వాట్సాప్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. 8096958096 వాట్సాప్ నెంబర్ ద్వారా మీ సేవ సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చు. ఇన్కమ్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్, కమ్యూనిటీ / డేట్ ఆఫ్ బర్త్, పోలీస్ చలాన్, రెన్యువల్ ఆఫ్ రేషన్ షాప్స్, టెంపుల్ సర్వీసెస్, బిల్డింగ్ పర్మిషన్, వెహికిల్ లైఫ్ ట్యాక్స్, లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు ఇక వాట్సాప్ లోనే పొందొచ్చు. త్వరలోనే మరిన్ని వాట్సాప్ సర్వీసులను ప్రారంభించనున్నది ప్రభుత్వం.. వాట్సాప్ లో 580 ప్రభుత్వ సర్వీసెస్ ను అందించడానికి ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోంది.

## 20న నితీశ్ ప్రమాణస్వీకారం

### సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త)**::బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు.

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

(మొదటి పేజి తరువాయి)
జరిగినా దానిని వెంటనే పార్టీ నేతలు సవాలు చేయాలని కాంగ్రెస్ కోరింది. మంగళవారంనాడిక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పార్టీ నేతలు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఐఆర్ పూర్తి భిన్నమైన స్వభావం కలిగి ఉందని, గతంలో ఈ పక్రియ చేపట్టినప్పుడు తీసుకున్న సమయంతో పోల్చుకుంటే చాలా తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలనే ఆరాటమే కనిపిస్తోందని మెజారిటీ నేతలు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తగినంత మంది బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్టు రాష్ట్రాల నేతలు పార్టీ అధిష్ఠానానికి వివరించారు. దీనిపై కేంద్ర నాయకులు స్పందిస్తూ, ముసాయిదా జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా తొలగించినా, బోగస్ ఓటర్లను చేర్చినా వెంటనే అభ్యంతరాలు లేవనెత్తాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశర చేసింది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలను నమోదు చేయకపోవడం వల్లే ఓటర్ల జాబితా సరిగానే ఉందని, పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించుకున్నట్టు పేర్కొంది. బిహార్ తరహాలో కాకుండా ఈసారి ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు కనిపించినా లీగల్ టీమ్‌ల సాయంతో అభ్యంతరాలు తెలియజేయాలని, ÷నైల్ లిస్ట్ తర్వాత కూడా అప్పీల్స్ చేయాలని పార్టీ కేంద్ర నాయకులు సూచనలు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌పై మానిటర్ చేసే మెకానిజం ఉన్నా చిన్న పార్టీలకు ఆ అవకాశం లేకపోవడాన్ని ప్రశ్నించారు. ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, దాన్ని పార్టీల మీద నెట్టేయకూడదని అన్నారు. బీజేపీ షాడోలో ఈసీ పనిచేయరాదని, ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ పక్రియను ఆయుధంగా చేసుకోరాదని ఖర్గే అన్నారు.

# నేడు పుట్టపర్తిలో

(మొదటి పేజి తరువాయి)
సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు.ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు.ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది.పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

### అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం

### కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన

న్యూఢిల్లీ**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త)**:జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు- 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ-1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ-2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి.

కేటగిరీ-3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

(మొదటి పేజి తరువాయి)
తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ మేరకు దాని సిఇవో అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి

(మొదటి పేజి తరువాయి)
ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్ కుటుంబానికి పార్టీ తరఫున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్ప్రిం÷-రట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు. మరి కనీసం ఫోన్లు లేని రైతన్నల పరిస్థితి ఏమిటి? ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ అన్నిచోట్ల ఉండదు. మరి ఇలాంటి సందర్భంలో రైతన్నల పరిస్థితి ఏమిటో చెప్పాలి అని కేటీఆర్ అడిగారు. రాష్ట్రంలో భారీగా అకాల వర్షాలు పడినందు వలన పత్తి తేమశాతం ఎక్కువగా ఉన్నది. చలి కూడా గతంలో కంటే ఎక్కువగా ఉన్నది అందుకే పత్తిలో తేమశాతం ఉన్నది. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి 20 నుంచి 22 శాతం తేమ ఉన్న పంటను కూడా కొనిపించాము. కానీ ఇప్పుడు కేవలం 12 శాతం తేమ ఉంటే కూడా కొనుగోలు చేయము అని చేతులు ఎత్తేసింది. రైతులు పంటలు అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే కూడా పట్టించుకునే వారు లేరు కనీసం అడిగే వారు కూడా లేరు. కనీసం ఇప్పటిదాకా లక్ష క్వింటాళ్ల పంట కూడా కొనలేదు. ప్రైవేట్ వాళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పంటను దోచుకుంటున్నది అని అనిపిస్తున్నది. లేకుంటే రైతన్నలకు ఎన్ని సమస్యలు వచ్చిన స్పందించకుండా ఉండదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర రూ. 8,100 రైతుకు దక్కాల్సింది కానీ ఐదారు వేలు కూడా దక్కడం లేదు. సోయాబీన్ అమ్మకానికి సంబంధించి ఫింగర్ ప్రింట్ కావాలని చెప్పి ఒక నిబంధన పెట్టి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. సొంత తల్లిదండ్రుల పేరు మీద ఉన్న పంటలు బిడ్డలు అమ్మాలంటే కూడా కొనుగోలు చేయడం లేదు. పత్తి పంట ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామనే ఒక అర్థరహితమైన నిబంధన పెట్టారు.

# బయ్యారం మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ.


## -సీఐ రవి కుమార్.



**బయ్యారం/నవంబర్ 18( జర్నలిస్ట్ వార్త):**యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గార్ల బయ్యారం సీఐ రవి కుమార్ అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ సర్కిల్ రహదారి పై నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు,యువత బంగారు భవిష్యత్తును మాదక ద్రవ్యాలు నాశనం చేస్తున్నాయన్నారు.25 ఏళ్లలోపు యువతే అధికంగా మత్తుకు బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులకు,యువతీ యువకులు,మండల ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ఎస్ఐలు తిరుపతి,మైబుభి అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో దీపిక,యంఈఓ దేవేంద్ర చారి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,పోలీస్, రెవెన్యూ,పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అత్యున్నత వైద్యసేవలు.

## -డాక్టర్ సుధీర్ రెడ్డి.



**బయ్యారం/నవంబర్ 18(జర్నలిస్ట్ వార్త):** పిల్లలు,మహిళలకు జిల్లాలోనే అత్యున్నత వైద్యసేవలు వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్ అందిస్తున్నదని వెన్నెల చిల్డ్రన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం బయ్యారం ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సందర్శించి జర్నలిస్ట్ ప్రతినిధులను కలిసి ఆరోగ్యసమస్యలపై ముచ్చటించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హాస్పిటల్ ప్రారంభించి 100 రోజులు అయిందని అన్నారు.ఆసుపత్రి లో పీడియాట్రిక్ మల్టీస్పెషాలిటీ (శిశు సంరక్షణ), పెరినాటల్ కేర్ (గర్భిణి వైద్య సేవలు)వెన్నెల చిల్డ్రన్స్ అత్యుత్తమ వైద్య సేవలను విస్తరించడంలో మహబూబాబాద్ పట్టణంలో నమ్మకమైన వైద్యసేవలను అందిస్తున్నదాని,ఈ నూతన సౌకర్యాలను,అధునాతన పీడియాట్రిక్,నియోనాటల్,మండల ప్రజలు మా సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ప్రధానంగా పిల్లలు, మహిళలకు 24/7 గంటలు అత్యవసర సేవలు అందించనున్నట్లు తెలిపారు. మా ఆసుపత్రి లో డైరెక్టర్ డాక్టర్ జోష్నా రెడ్డి మా హాస్పిటల్ ఎల్లప్పుడూ మహిళలు, పిల్లల సంరక్షణలో అత్యున్నత ప్రమాణాలకు సేవలకు కట్టుబడి ఉందని,వైద్య ప్రమాణాలు మరింత బలోపేతం చేయడానికి తోడ్పాటును అందిస్తుంది అని తెలిపారు. కార్పోరేట్ వైద్యం లా జిల్లా లో వెన్నెల ఆసుపత్రి సామాన్య ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించడానికి వీలు కల్పిస్తుందన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ తనిఖీ చేసిన ఎంపిడిఓ దీపిక.



**బయ్యారం/నవంబర్ 18(జర్నలిస్ట్ వార్త):** మండలంలో హాస్టల్స్ మెనూ ప్రకారం అమలుపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం ఏకలవ్య మోడల్ స్కూల్ ను ఎంపిడిఓ దీపిక తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతి గదులు పరిశీలించి విద్యార్థినీల సమస్యల గురించి ఆర తీశారు.హాస్టల్లో ఉన్న వంటగదిని,వంట సరుకుల,స్టోర్ రూమ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా వంట సరుకుల వంట నాణ్యతను, విద్యార్థులు భోజన హాలును పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు.నాణ్యతలేని సరుకులను వంటకు ఉపయోగించొద్దని నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను వంట చేసే నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.భోజనసమయంలో విద్యార్థులతో భోజనం నాణ్యత గురించి తెలుసుకున్నారు. హాస్టల్ గదులు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాల తనిఖీలో ప్రిన్సిపాల్ అశోక్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ

## - ధర్మసాగర్‌లో అవగాహన కార్యక్రమం



**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్18నవంబర్ (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీలో మంగళవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో అనిల్ కుమార్ పాల్గొన్న వారందరికీ మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వ్యక్తి జీవనాన్ని నాశనం చేయడమే కాక కుటుంబాలు మరియు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న వ్యసన నిర్మూలన చర్యలకు గ్రామస్థాయి నుంచి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్,అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత సైకిళ్ళ పంపిణీ

## రానున్న రోజుల్లో మరిన్ని'మోడీ గిఫ్ట్'లు -- బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్





**భీమదేవరపల్లి/నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా "మోడీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చదుతున్న10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేపట్టారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భవిష్యత్తులో కేంద్రమంత్రి బండి సంజయ్ గర్వపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. మండల వైద్యాధికారి సునీత రాణి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మోడీ కిట్ స్కూల్ బ్యాగులు, కిట్టు రాబోయే రోజుల్లో ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు . రాబోయే మూడు సంవత్సరాలలో 7,8,9 తరగతుల విద్యార్థులకు సైతం సైకిళ్ళు అందిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో మీరంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆశయాన్ని విద్యార్థులు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, నాయకులు ఊసకోయిల కిషన్, పోదేటి బిక్షపతి, శనిగరపు ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, దాట్ల మధుకర్, తాళ్లపెల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు- సమాఖ్యలు అభివృద్ధి దిశగా సాగాలి

## - కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ బ్యూరో/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ డీసీసీ బ్యాంక్‌లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా, టీఎస్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు కలిసికట్టుగా వ్యవహరిస్తేనే సహకార రంగం బలోపేతమవుతుందన్నారు. అమూల్ విజయాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ వర్గీస్ కురియన్ విజన్‌తో చిన్న స్థాయిలో ప్రారంభమైన అమూల్, దేశంలోనే అతిపెద్ద సహకార వ్యవస్థగా ఎదిగిందని తెలిపారు. ముల్కనూర్ సొసైటీ, విజయ డైరీల మాదిరిగా అన్ని సొసైటీలు ఆధునిక ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. యువత సృజనాత్మకతను సమాఖ్యల బలంతో కలిపితే అనేక ప్రాజెక్టులు చేపట్టవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంకులు, సెరికల్చర్, సోలార్ యూనిట్లను సహకార సంఘాల ద్వారా నడుపుతున్నట్లు తెలిపారు. మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సహకార వ్యవస్థ లాభాలబాటలో పయనిస్తున్నదన్నారు. డీసీసీ బ్యాంకులు రైతులు, మహిళలు, యువతకు రుణాలు అందించి అభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. సిఎండి అన్నపూర్ణ, సీఈవో వజీర్ సుల్తాన్, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి తదితరులు మాట్లాడారు. సంఘాల ప్రతినిధులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.

# పేద వర్గాల కోసం పోరాడే పార్టీ సీపీఐ

## ఖమ్మంలో సీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలు -వందేళ్ల ఉత్సవాలకు తరలిరండి: సీపీఐ నేతలు







**భీమదేవరపల్లి/నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** సీపీఐ 100వ ఆవిర్భావ ఉత్సవాలు ఖమ్మంలో జరుగనున్న మహాసభ నేపథ్యంలో ఆ పార్టీ నేతలు ప్రచార జాతా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొమురంభీం జిల్లాలోని కొమురంభీం సమాధి తోడేఘాట్ నుండి ప్రారంభమై ప్రచార బస్సు జాతా మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్ల సందర్భంగా జాతీయస్థాయిలో ముగింపు ఉత్సవాలను ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు కోసం పోరాడిన పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సాగునీరు తాగునీరు రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు వేతనాల, నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, డిహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, నాయకులు ఆదరి శ్రీనివాస్, నేదునూరి జ్యోతి, కరుణాకర్, తోట బిక్షపతి, మద్దె ఎల్లేష్, సదాలక్ష్మి, ఊట్కూరి రాములు, సంతోష్ లక్ష్మణ్, రమేష్ మంచాల రమా, బోడ బాలరాజు, రావుల తిరుపతి, సుంచు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

**అందుకే బిఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది**

**తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్**

**ఇప్పుడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది**

**ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు**



ఖమ్మం,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేకపోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో

మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మక మైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు.

# ముల్కనూర్ మహిళా డెయిరీలో 72వ సహకార వారోత్సవాలు

## సహకారంతో ఆర్థిక సాధికారత - ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి/నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సహకార డెయిరీలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. సోమవారం డెయిరీలో జరిగిన వారోత్సవాలలో ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అల్గిరెడ్డి కాశీ విశ్వనాథ రెడ్డి, సహకార వికాస సంస్థ వ్యవస్థాపకులు, స్వకృషి సహకార ఉద్యమ ప్రథమ కార్యకర్త మామిడి రామారెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సహకార వ్యవస్థాపకత ద్వారా హస్తకళలు, చేనేత, కార్మిక మత్స్య సంపద తో సహా యువత, మహిళలు, బలహీన వర్గాల ఆర్థిక సాధికారత



సాధించే అవకాశం, ప్రపంచ పోటి శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాల ఆవిష్కరణ అనే అంశాలపై మాట్లాడారు. ముల్కనూర్ మహిళా డెయిరీ వారు ఏర్పాటు చేసుకున్న పాల సంఘాల సహకారంతో విజయవంతంగా అభివృద్ధి



సాధిస్తుందని అన్నారు. ఇదే సహకార స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ అధ్యక్షులు బుర్ర ధనశ్రీ, పాలకవర్గ సభ్యులు, జనరల్ మేనేజర్ మార్పటి భాస్కర్ రెడ్డి, పాల ఉత్పత్తి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# 21 న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - మండల గౌరవ అధ్యక్షుడు నారబోయిన గోపాల్



**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 18 (జర్నలిస్ట్ వార్త):** ఈనెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ మండల గౌరవ అధ్యక్షుడు నారబోయిన గోపాల్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న జరగనున్న ప్రపంచ మత్స్యకారుల దినో త్సవం ను మత్స్యకారులున్న ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించి మత్స్యసంరక్షణ చట్టంకోసం పోరాడాల్సిం దిగా మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినో త్సవం ఒక పోరాట దినంగా భావించి పెద్ద ఎత్తున నిర్వహించి, అన్ని గ్రామాల్లో ముదిరాజులు జెండా ఎగ రవేసి,అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు.

# హిడ్మా, మావోల ఎన్ కౌంటర్ కేంద్ర ప్రభుత్వ బూటకపు హత్యలే

### మీడియాతో సీపీఐ సీనియర్ నాయకులు చాడ వెంకట రెడ్డి



**భీమదేవరపల్లి/నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** కేంద్రంలోని బీజేపీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం మావోయిస్టులపై బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ "గతంలో కనబడితే కాల్చివేత అన్న సామెత ఉండేదని, ఇప్పుడు 'సరెండర్ కావాలి లేకపోతే చంపేస్తాం, ఎన్‌కౌంటర్ చేస్తాం" అన్న విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోంది' అని ఆరోపించారు. నిన్న జరిగిన హిడ్మా, మరికొందరు మావోయిస్టులు ఇటీవల పద్మ మరణించిన ఘటన కూడా ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటర్ అని ఆయన పేర్కొన్నారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడి కాపాడేది ఎర్రజెండా పార్టీలు మాత్రమేనని, ఈ ఎన్‌కౌంటర్ పై ప్రభుత్వం వెంటనే విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు పేద, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్నారని చెప్పిన ఆయన, బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే ఆధునిక టెక్నాలజీని సమర్థవంతంగా వాడుకోవడం అవసరమని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో మావోయిస్టులు ప్రజల జీవన స్రవంతిలోకి వచ్చి ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండాలు ఏకమైతే బూర్జువాపెట్టుబడిదారుల, మతోన్మాద, కుల వివక్ష శక్తులకు బుద్ధి చెప్పగలమని ఆయన పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వల వర్గ సభ్యులు కలవేన శంకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి ఆర్థిక సహాయం

**రాయపర్తి/నవంబర్ 18(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ రాజేందర్,గణేష్ కుంట తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ బావ్ సింగ్,మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మచ్చ అశోక్,ఆకారపు కమలమ్మ,బండారి రమ ఇటివల వివిధ కారణాలతో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాలను టిపీసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. అనంతరం మండలంలోని జయరాం తండ ,(ఎస్) గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోత్ బాలు కూతురు బానోత్ అన్షిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్యులు ఆమె కాలును తొలగించారు. విషయం



తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి అన్షితను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గణేష్ కుంట తండాకు చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునావత్ అశోక్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ్ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, భూక్య సమ్మయ్య, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముద్ర బోయిన వెంకటేశ్వర్లు, చిర్ర మల్లయ్య కందికట్ల రాజయ్య, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లెంగుల నర్సయ్య, ఎండి నయీమ్,భగవాన్, మచ్చ కుమారస్వామి, మందాటి సుదర్శన్ రెడ్డి, ఎండి అఫ్రోజ్, కాంచనపల్లి వనజ రాణి, మచ్చ రమేష్, మచ్చ నిలయ, గుగులోతు యాకూబ్, ఎస్కే రఫీక్, ఎండి గౌస్ ఖాన్, పీరని ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం

### ఐటీడీఏ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఖమ్మం ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర క్రీడా పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలసి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గిరిజన పిల్లలు ఎంతో ప్రతిభావంతులన్నారు పట్టుదల ఉంటే ఏ రంగంలో అయినా ముందుకు వెళ్లగలరన్నారు ఈ క్రీడా పోటీలు మీరు మీ ప్రతిభను చూపించి మంచి అవకాశాలు కల్పించుకోవాలన్నారు అలాగే గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని పాఠశాలలలో మౌలిక సదుపాయాలు, క్రీడా సామగ్రి, శిక్షణ వంటి విషయాలపై మరింత దృష్టి పెట్టనున్నామని ఎమ్మెల్యే తెలిపారు అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్,అర్చేరి, ఆటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహూల్ ,భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెలం వెంకట్రావు,క్రీడా అధికారులు,పాఠశాల అధ్యాపకులు ఐటీడీఏ అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు..

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో/నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు రెబ్బవరం, వైరా గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సిపిఎస్ కేంద్ర ప్రాథమిక పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

వైరా మున్సిపాలిటీ లోని గుట్టబడి ప్రాథమిక పాఠశాల, రెబ్బవరంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను గమనించారు. రెండు, మూడు, నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులతో ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలా వున్నాయి అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.కోడిగుడ్డు ఇస్తున్నారా.కూరలు రుచిగా ఉంటున్నాయా.అని ఆరా తీశారు. అనంతరం రెబ్బవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవి తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఏలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్దపెట్టి భోదన చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లల చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.

ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు,




వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఇవో దీక్షారైనా, విద్యా శాఖ సిఎంఓ ప్రవీణ్, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ లు, టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుక్క దాడి లో చిన్నారి కి తీవ్ర గాయాలు..

**కల్లూరు/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మున్సిపాలిటీ పరిధి లోని హనుమ తండ లో ఇద్దరు చిన్నారులు పై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఆ చిన్నారి కి చికిత్స చేస్తున్న సమయం లో పాప విలవిలా లాడిన తీరు చూసిన పలువురు కంటతడి పెట్టుకున్నారు. పాప గాయాల తో విలవిలా లాడింది. గ్రామాల్లో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయి,విచ్చలవిడిగా తిరుగుతూ కరుస్తున్నాయి అని, వాహనాల వెంట పడుతున్నాయి అని చిన్నపిల్లలు, ఒంటరిగా నడిచి వెళ్ళేవారిపై దాడి చేస్తున్నాయి అని తెలిపారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి కుక్కల కట్టడికి తక్షణమే చర్యలు తీసుకోవాలని పాప కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అధికారులను కోరుచున్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నిరోధకంపై సామూహిక ప్రతిజ్ఞ

### ప్రొఫెసర్ మల్లం నవీన్

**నర్సంపేట/నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ఆదేశాల ప్రకారం నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా డ్రగ్స్ నిర్మూలన పై సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ భారతదేశాన్ని మాదకద్రవ్యాల వినియోగం నుండి విముక్తి చేసే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ఒక జాతీయ కార్యక్రమం గత 5సంవత్సరాలుగా కొనసాగుతుందని మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు,మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందని విద్యార్థులందరూ మాదక ద్రవ్యాల పై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని, తెలియక ఎవరైనా బానిస అయితే మాదకద్రవ్యాల నివారణ, చికిత్స,పునరావాసం గురించి వారికి తెలియజేస్తూ మాదకద్రవ్యాలకు బానిసలైన వ్యక్తుల



పట్ల సమాజంలో ఉన్న వివక్ష, కళంకాన్ని తగ్గించి, వారిని తిరిగి సమాజంలోకి సజావుగా కలిసేలా ప్రోత్సహించడం ప్రాథమిక కౌన్సెలింగ్ మరియు తక్షణ సేవలకు 14446 నంబర్‌కు సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల దుర్వినియోగ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి, ఆరోగ్యకరమైన, మాదకద్రవ్యాలు లేని భారతదేశాన్ని నిర్మించడానికి మీ వంతు కృషి చేయాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు విద్యార్థుల చేత డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. సంధ్య ఎన్ సి సి కేర్ టేకర్ రాజీరు తో పాటు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, ఎన్సిసి క్యాండిడేట్స్ పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఒకరికి 8 సంవత్సరాల ఆరు నెలలు జైలుశిక్ష

**భీమదేవరపల్లి/నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో జరిగిన హత్యాయత్నం కేసులో మంగళవారం కోర్టు నిందితునికి జైలు శిక్ష విధించింది. ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన గూళ్ల రాజు అనే నిందితుడు అదే గ్రామంలో ఓ కుటుంబంపై గొడ్డలితో దాడి చేయగా మైనర్ బాలుని తలకు తీవ్ర గాయమైంది. కాగా కేసు విచారణ చేసిన కోర్టు నిందితునికి 8 సంవత్సరాల ఆరు నెలలు జైలు, పదకొండు వందల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. కాగా కేసు విచారణలో నిందితునికి జైలు శిక్ష ఖరారు చేయడంలో సరైన పద్ధతిలో విధులు నిర్వహించిన కోర్టు కానిస్టేబుల్ ఎన్. నరేష్ ను ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్ఐ రాజు అభినందించారు.

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

**-కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి -సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం**
**-డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు -పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు**

**భద్రాద్రి కొత్తగూడెం/నవంబర్ 18(జర్నలిస్ట్ వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు**

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

**ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం**

సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో



సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ**

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

**యువతకు ఉపాధి %-% జిల్లాకు అభివృద్ధి**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%-%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ముదిరాజ్ సేవాసమితి నాయకుల పరామర్శ



**రాయపర్తి/నవంబర్ 18(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రానికి చెందిన బండారి రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ముదిరాజ్ కుల బంధువులైన ముదిరాజ్ సేవాసమితి నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్ బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు.రమ కుటుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. త్వరలోనే ముదిరాజ్ శివ సమితి అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చెవు యాకయ్య ముదిరాజ్, సంఘం సభ్యులు బండారి అశోక్ ముదిరాజ్, చెవ్వ రాజు ముదిరాజ్, సోదం శ్రీనివాస్, ముదిరాజ్ గూబ ఉప్పలయ్య ముదిరాజ్, కుక్కల నరేష్ ముదిరాజ్ ముదిరాజ్ బంధువర్గం పాల్గొన్నారు.

## వానరానికి వైద్య పరీక్షలు చేయించిన కానిస్టేబుల్ తేజావత్ నరేష్..

**జర్నలిస్ట్ వార్త పత్రిక అభినందనలు..**

**తల్లాడ/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పోలీస్ స్టేషన్ సమీపంలో వానరాలు గుంపుగా ఏర్పడి ఒకదానిపై మరొకటి దాడి చేసుకున్నాయి. ఈ ఘటనలో ఓ వానరానికి తీవ్ర గాయాలు కావటంతో రక్తం కారుతుంది. ఈ విషయాన్ని గమనించిన తల్లాడ పోలీస్ కానిస్టేబుల్ తేజావత్ నరేష్ వెంటనే గాయపడిన వానరానికి వైద్య పరీక్షలు చేయించారు. రెండు చేతులతో వానరాన్ని ఎత్తుకొని వైద్య పరీక్షలు చేయించారు. రక్తం బయటికి రాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాల ద్వారా చేతికి కట్టు గట్టి రక్తస్రావం జరగకుండా కాపాడారు. అనంతరం వానరానికి పండ్లు, ఫలాలు ఆయనే స్వయంగా తినిపించారు. దీంతో యధావిధిగా వానరం తన దారిన వెళ్ళిపోయింది. వానరానికి సపర్యాలు చేసిన కానిస్టేబుల్ నరేష్ ను జర్నలిస్ట్ వార్త పత్రిక అభినందనలు తెలిపారు. పలువురు అభినందించారు.



## మత్తు పదార్థాల్ని అరికట్టాలి: డాక్టర్ ప్రత్యూష

**తల్లాడ/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలంలోని వివిధ పాఠశాలలలోని విద్యార్థులకు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వచ్చిన పేషెంట్లకు మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం ను నివారించాలని విద్యార్థులు వచ్చి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కె ప్రత్యూష మాట్లాడుతూ యువత మత్తుపదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కొంతమంది వ్యక్తులు అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టి మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి వారి ద్వారా రవాణా చేయించడం జరుగుతుంది. ఈ విధంగా విద్యార్థులు మత్తు పదార్థలకు బానిసలు కావడం వల్ల వారి యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది విద్యార్థులు ఈ మత్తు పదార్థాల గురించి అవగాహన కలిగి ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులచే మత్తు పదార్థాల రవాణా చేసే వారి గురించి గానీ వినియోగించి వారి గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే ప్రభుత్వానికి తెలియజేసినట్లయితే అటువంటివారిని కఠినంగా శిక్షించి యొక్క మత్తు పదార్థాల వినియోగమును పూర్తిగా అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మౌనిక ,డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నీలిమ, హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు




**రాయపర్తి/నవంబర్ 18(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ పొన్నబోయిన యాదమ్మ,అబ్బరబోయిన ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యలతో మరణించగా మంగళవారం మృతుల కుటుంబాలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన ఆర్థిక సాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్,సంకినేని ఎల్లస్వామి, చందు రాము,పాక్స్ వైస్ చైర్మన్ చేల్లోజ్ రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఉల్లేంగల సుధాకర్, మాజీ సర్పంచ్ లు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం,గజేందర్ రెడ్డి, పాపయ్య, గడ్డం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణయ్య..



**తల్లాడ/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పిన్ని హరీష్, నవ్య దంపతుల కుమార్తె ధన్వి దాక్షిత అన్నప్రాసన్న వేడుక మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కె.వి), పొన్నం కృష్ణయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, టిడిపి నాయకులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, సూదా హనుమంతరావు, యుగంధర్, కందుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల పోతురాజు కు తెలంగాణ సారస్వత పరిషత్ నుంచి ఆహ్వానం....



**సత్తుపల్లి/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి నాన్నే నా హీరో పుస్తక రచయిత ఆవుల పోతురాజు కు హైద్రాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ నుంచి ఆహ్వానం అందింది. బాలల సాంస్కృతిక ఉత్సవానికి రాష్ట్ర వ్యాప్తంగా 9 మంది బాలలను అతిది లుగా ఆహ్వానించినట్లు గానిర్వాహకులు తెలిపారు. ఇటీవల ప్రచురించబడిన పోతురాజు రచించిన"నాన్నే నా హీరో"పుస్తకానికి మంచిస్పందన లభించింది. ఈ విషయాన్ని తెలుగు ఉపాధ్యాయుని రమాదేవివెంకటచార్యులు తెలిపారు.

## రామాలయంలో రామలింగేశ్వర స్వామి వారికి మహా అన్నపూజ





**గణపురం/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):**గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయులనాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో కొలువు దీరిన రామలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అభిషేకం అనంతరం స్వామివారికి మహా అన్నపూజ కార్యక్రమం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి మాదాసు మొగిలి మాదాసు అర్జున్ బూర రాజగోపాల్ దయ్యాల భద్రయ్య ఉయ్యాల బిక్షపతి మోటాపోతుల రాజన్న గోరంట్ల రాజన్న గుప్తా భక్తులు పసునుటి శంకర్, కటుకూరి అన్వేష్, అయ్యప్ప మాలధారణ స్వాములు తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నారి దాన్వీ దాక్షిత అన్నప్రాసన మహోత్సవ వేడుక..

**హాజరై ఆశీర్వదించిన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ...**

**తల్లాడ/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పిన్ని శ్రీను వెంకటమ్మ దంపతుల మనవరాలు చిన్నారి దాన్వీ దాక్షిత అన్నప్రాసన మహోత్సవ వేడుక మంగళవారం అన్నారుగూడెం గ్రామంలో వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి,మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకట్ లాల్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, సిపిఎం పార్టీ మండల నాయకులు పులి వెంకట నరసయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పులి నరసింహయ్య, ఆ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు,తోట శ్రీనివాసరావు నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, నరసింహారావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందలో మూఢనమ్మకాల చెర నుండి ప్రజలను బయటకు తెచ్చే బాటలో వర్ధన్నపేట పోలీసులు

**వర్ధన్నపేట/నవంబర్ 18 (జర్నలిస్టు వార్త):**
ఇల్లంద గ్రామంలో ఇటీవలి కాలంలో వరుసగా వెలుగుచూసిన క్షుద్రపూజల నేపథ్యంలో%ా% ప్రజలను మోసగాళ్ల చెర నుండి దూరం చేయడానికి వర్ధన్నపేట పోలీసులు, జనవిజ్ఞాన వేదిక కలిసి శాస్త్రీయ అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.





**మూఢనమ్మకాలకి బలి అవొద్దు**

**సీఐ శ్రీనివాస్‌రావు హెచ్చరిక**

"డబ్బుల కోసం చేసే పిచ్చి ఆటలను నమ్మకండి. అద్భుతాలు చేస్తామని చెప్పేవారు కేవలం మోసగాళ్లు. మూఢనమ్మకాలను నమ్మితే ఆర్థికంగామానసికంగా తీవ్రమైన నష్టాలు తప్పవు" అని స్పష్టం చేశారు.
మూఢనమ్మకాలు పేరుతో గ్రామాల్లో తిరిగే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు.
అన్నింటికీ సైన్సే మార్గం శాస్త్రీయ దృక్పథం అలవరచుకోండిజనవిజ్ఞాన వేదిక వక్తలు మాట్లాడుతూ%ా గ్రహణాలు, శకునాలు, చేతబడి, వాస్తుఆల్ అశాస్త్రీయమని సమగ్రంగా వివరించారు.
"ప్రతి సమస్యకు శాస్త్రీయ కారణమే ఉంటుంది. అద్భుతాలు లేవు. ఎవరి మాటలకో, పిచ్చి ప్రభుద్దరణలకో మోసపోవద్దు. శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోండి" అని ప్రజలకు సూచించారు.
పిల్లల భవిష్యత్తుకె ఆరోగ్యానికే ధనం వినియోగించండి
మూఢనమ్మకాల పేరిట ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువులకు, ఆరోగ్యానికి ఉపయోగిస్తేనే కుటుంబాలు%-%సమాజం ముందుకు సాగుతాయని వక్తలు తెలిపారు.
ఇలాంటి క్షుద్రపూజలు, మోసాలు కనిపించిన వెంటనే వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.
అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు ఈ సదస్సులో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కే. పురుషోత్తం, కె. లక్ష్మారెడ్డి, డా. సాయికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు, ఉమామహేశ్వరరావు, ఎస్ఐలు ఎన్. సాయి బాబు, మేరుగు రాజు, పోలీసు సిబ్బంది యాకుపాషా, ఫసి, సర్వేష్‌తో పాటు గ్రామ యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షరం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
బుధవారం 19 నవంబర్ 2025

# జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయి..

## వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలి..

**- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలి..**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో సాధన ప్రసవాలు పెంచాలి.. - వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య..**




**భూపాలపల్లి/నవంబర్18(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలని వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీవోసి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశా) సమావేశంలో దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా విద్యా హబ్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైద్య సేవలపై సమీక్షించిన చైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కు.ని. ఆపరేషన్లు అవగహన కల్పించాలని సూచించారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇచ్చిన నిధులను సద్వినియోగం



చేయాలని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథకాలు ఇస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులకు ఆటిజం ఆరోగ్య సమస్యల పరీక్షలు నిర్వహించేలా అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 431 పాఠశాలలున్నాయని, 14208 విద్యార్థులున్నారని తెలిపారు. పిఎంశ్రీ 8 పాఠశాలలు ఉన్నాయని, నూతనంగా ఒక పాఠశాలకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు.నోట్స్ లో పిఎంశ్రీ వివరాలు పెట్టాలని తెలిపారు. 12 భవిత కేంద్రాల్లో 60 మంది విద్యార్థులు ఉన్నారని డీఈఓ చెప్పిన సమాచారం మేరకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ఎంపీ అడిగిన ప్రశ్నలకు డీఈఓ సమగ్ర సమాచారం చెప్పడంలో డీఈఓ కన్ఫ్యూజ్ అవుతున్నారు, ఈ సారి సమగ్ర సమాచారంతో రావాలని, సమగ్ర సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కెజిబివి పాఠశాలల్లో స్వీయ రక్షణ, యోగా, ఆరోగ్య పరీక్షలు, రక్త హీనత ఉన్నవాళ్లను గుర్తించి వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా, ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. మైనింగ్ ఇక్కడ జరుగుతుంది, సీఎస్ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు ఇస్తున్నారు, ఎందుకు అలా జరుగుతుంది, మీకు ఎలాంటి పవర్స్ ఉండవా అంటూ మైనింగ్ అధికారిని. ప్రశ్నించారు. సింగరేణి, జెన్కో సీఎస్ఆర్ నిధులు ఇవ్వకపోతే ఎలా? ఇది సులభంగా వదిలే విషయం కాదని, పిర్యాదు చేస్తే ఎలా వుంటదో చెప్పండి! అని అన్నారు. ఎంపీ రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, బొగ్గు రవాణా వల్ల రహదారులు పాడవుతున్నాయని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... సింగరేణి సిఎస్ఆర్ నిధులు ప్రాథమిక పనులకు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. చట్టం 10 కి.మీ పరిధిలో ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి 20 కి.మీ ఇవ్వాలని ఉందని విద్యా, వైద్య, అభివృద్ధికి ఇవ్వడం లేదని, ఇంట్లో ఆస్తిలా లెక్కపెడుతున్నారని ప్రజలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నా ఖర్చు పెట్టె పరిస్థితి ఎందుకు లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. మా నిధులు మాకు ఇస్తలేరని ఇక్కడ కాకుండా వేరే ప్రాంతాలకు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. పనులు చేసిన వాళ్లు మా ఇంటికి వస్తున్నారని, ఆన్లైన్ చేయాలని, రాజుల సొమ్ము రాళ్ళ పాలని ఎందుకు ఎక్సెస్ ఇచ్చారని, పనులు అయిపోయాయి ప్రారంభం కాని పనుల వివరాలు తనకు తెలియచేయాలని పీఆర్ ఈఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు నిధులు ఇస్తున్నాయని ఎందుకు, కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మధ్యలో విద్యుత్తు పోల్స్ ఉన్నాయని ప్రజలు ప్రమాదాలతో మరణి స్తున్నారని ఈ సమస్య ఉన్నదా లేదా అంటూ పీఆర్ ఇంజినీర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంఎఫ్టీ పక్కదారి పట్టించొద్దు, పక్క దారి పడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కెజిబివిల్లో చాలా సమస్యలు ఉన్నాయని, డీఈఓ గా ఏవైనా సమస్యలు నా దృష్టికి తెచ్చారా, పేపరు పెడితే సరిపోదని నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అర్బన్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించాలని స్పష్టం చేశారు. పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు అనుమతులు ఇవ్వాలని, తీస్తే రైతులు పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

---

# ఇది అక్రమ అరెస్ట్

### వైసీపీ నేత కారుమూరి వెంకటరెడ్డి అరెస్ట్.. అంబటి రాంబాబు ఫైర్



**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన తాడిపత్రి పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకుని ఏపీకి తరలించారు. మరోవైపు, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల తీరుపై ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అరెస్ట్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరిపై ఆయన మండిపడ్డారు. వెంకటరెడ్డిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. “ఆయనను తాడిపత్రికి తీసుకెళ్లారని తెలిసింది. కానీ అరెస్ట్‌కు గల కారణాలను పోలీసులు వెల్లడించకపోవడం దారుణం. కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగింది” అని అంబటి విమర్శించారు.వెంకటరెడ్డి వ్యాఖ్యల్లో నిజం ఉందో లేదో ప్రభుత్వం పరిశీలించాలి కానీ, ఇలా అరెస్ట్ చేయడం భయంకరమైన ధోరణి అని అంబటి అన్నారు. టీటీడీ పరకామణి చోరీ కేసు విచారణకు వెళుతూ మరణించిన సీఐ సతీశ్ కుమార్ ఘటనపై మాట్లాడితే అరెస్ట్ చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేశ్ ఆదేశిస్తేనే పోలీసులు అరెస్టులు చేస్తున్నారా? అని నిలదీశారు. కొందరు పోలీసు అధికారుల తీరు మారకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. వెంకటరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారో, ఎప్పుడు కోర్టులో హాజరుపరుస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

# గడువుకు ముందే కగార్ విజయవంతం

### బిజెపి చీఫ్ పివిఎస్ మాధవ్ వెల్లడి



**విజయవాడ,నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆపరేషన్ కగార్ నిర్దేశించుకున్న లక్ష్యాని కంటే ముందుగానే చేరుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. ఈ నేపథ్యంలో బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విజయవాడలో స్పందించారు. మావోయిస్టుల షెల్టర్ జోన్లు భగ్నం చేసే దిశగా పోలీసులు కదలడంతోపాటు విజయవాడలో మావోయిస్టుల అరెస్టులు అందుకు తార్కాణమని పేర్కొన్నారు. మావోయిస్టులు మూలాలున్న అన్ని ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించాలని పోలీసులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో షెల్టర్ జోన్లుగా మావోయిస్టులు మార్చుకోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. మావోయిస్టులకు షెల్టర్ ఇచ్చిన వారితోపాటు సహకారం అందిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ఆయన సూచించారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

### హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి

### డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు




రంపచోడవరం, **నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷-కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

# ఎఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

### ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి

### గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్



లండన్,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** ఎఐని గుడ్డిగా నమ్మి మోసోవద్దని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ హెచ్చరిక చేశారు. ఏఐ ఇచ్చే సమాధానాలను గుడ్డిగా నమ్మొద్దంటూ యూజర్లకు సూచించారు. అలాగే, ఏఐ కంపెనీలకూ కీలక సూచన చేశారు. ఏఐ పెట్టుబడుల బూమ్ ఏ దశలోనైనా పగిలిపోవచ్చని, అందుకు కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రభావానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై 5 బిలియన్ పౌండ్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బీబీసీకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ఏఐ మోడళ్లలో తప్పులు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఇతర టూల్స్‌తోనూ సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం అవసరమని సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు. ఏఐపైనే ఆధారపడకుండా, విభిన్న మాధ్యమాలతో కూడిన సమాచార వ్యవస్థ ఉండటం ముఖ్యం అని పేర్కొన్నారు. 'ఆ కారణంగానే ప్రజలు గూగుల్ సెర్చ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం' అని ఆయన చెప్పారు. సృజనాత్మక రచన వంటి విషయాల్లో ఏఐ ఉపయోగకరమే అయినా.. ఏఐ చెప్పిందంతా నమ్మడం సరికాదని పిచాయ్ చెప్పారు. ఈ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతలో కూడా కొన్ని పొరపాట్లు తప్పవని ఆయన తెలిపారు. ఇటీవల గూగుల్ తన జెమినీ చాట్‌బాట్ ఆధారిత ఏఐ మోడ్‌ను సెర్చ్‌లో ప్రవేశపెట్టింది. వినియోగదారులకు నిపుణులతో మాట్లాడుతున్న అనుభవం ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఏఐ పెట్టుబడుల వృద్ధి రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ, దానిలో అహేతుకత కూడా కనిపిస్తోందన్నారు. చిప్‌ల నుంచి యూట్యూబ్ డేటా వరకు, మోడళ్ల నుంచి ఫ్రాంటియర్ సైన్స్ వరకు అన్ని సాంకేతిక సెగ్మెంట్‌లను స్వయంగా కలిగి ఉండటం వల్లే ఏఐ మార్కెట్‌లో ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకునే స్థాయిలో గూగుల్ ఉందని పిచాయ్ అన్నారు. అలాగే యూకేలో తమ పెట్టుబడులు విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

# శబరిమలకు పోటెత్తిన అయ్యప్పలు

### దాదాపు రెండులక్షల మంది రాక -క్యూలైన్ల నిర్వహణలో బోర్డు విఫలం



తిరువనంతపురం,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):** మండల- మకరవిళక్కు వార్షిక తీర్థయాత్ర నేపథ్యంలో కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు పోటెత్తుతున్నారు. తొలి రెండు రోజుల్లోనే దాదాపు రెండు లక్షల మందికి పైగా చేరుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పంబ నుంచి సన్నిధానం మార్గంలోనూ విపరీతమైన రద్దీ నెలకొంది. చాలామంది బారికేడ్లను ఎక్కుతూ కనిపించారు. రద్దీ నియంత్రణ విషయంలో దేవస్థానం బోర్డు, ప్రభుత్వం వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. భక్తుల రద్దీకి సరిపడా ఏర్పాట్లు చేయలేదని ఆలయ బోర్డు ట్రస్టు, ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి. దీంతో దర్శనం కోసం భక్తులు గంటలతరబడి నిలబడాల్సి వచ్చింది. ఆలయ ప్రాంగణం, పంబ నుంచి నడక మార్గంలో ఇసుకేస్తే రాలనంత భక్తజనం ఉండటంతో.. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు సిబ్బంది, పోలీసులకు రద్దీ నియంత్రణ తలకు మించిన భారంగా మారింది. దర్శనం చేసుకుని వచ్చే భక్తులకు ఆ మార్గంలో ట్రాక్టర్లు, జేసీబీల రాకపోకలతో ఇబ్బందులు తప్పలేదు. పోలీస్ బందోబస్తు అంతంతమాత్రంగానే ఉందని పలువురు భక్తులు ఆరోపించారు. కొండపై వెళ్లే దారిలో గంటలు తరబడి నిలబెట్టడం, సమస్యను వినే వారు లేకపోవడం, సరైన సమాచార వ్యవస్థ లేకపోవడం వంటి వైఫల్యాలు అడుగడుగునా ఉన్నాయి. రద్దీ నియంత్రణ కోసం నీలక్కల్, ఇతర ప్రదేశాల్లో భక్తులు ముందుకు కదలకుండా తాత్కాలికంగా ఆంక్షలు విధించారు. అయితే శబరిమలలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని ఏడీజీపీ శ్రీజిత్ తెలిపారు. రద్దీ నియంత్రణ వ్యవస్థ త్వరలోనే పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని చెప్పారు. సరైన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం, టీడీబీ విఫలమయ్యాయని కేరళ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ఆరోపించారు.